స్టీల్‌ప్లాంట్ కార్మికులకు బోనస్ చెల్లించాలి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మికులకు బోనస్ వెంటనే చెల్లించాలని స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు కోరారు. యూనియన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.ఎస్.ఎన్. రావు, డి. ఆదినారాయణ సోమవారం సీఎండీకి వినతిపత్రం అందజేశారు. జీతాలు పెండింగ్‌లో పెట్టినా, జీతాలు పూర్తిగా చెల్లించక పోయినా, సిబ్బందిని తగ్గించినా కార్మికులు అకుంఠిత కృషితో ఉత్పత్తి గణనీయంగా పెంచుతున్నారన్నారు. కార్మికుల కృషి వల్ల ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి 2 మిలియన్ టన్నుల హాట్‌మెటల్ ఉత్పత్తి సాధించామన్నారు. ఈ ఏడాది కనీస బోనస్ రూ. 40,500 చెల్లించాలని కోరారు.



ఉక్కు త్రిశక్తి ఆలయంలో బొమ్మల కొలువు

ఆకట్టుకున్న బొమ్మల కొలువు

ఉక్కునగరం: స్థానిక త్రిశక్తి దేవాలయంలో సోమవారం దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానార్చకుడు ఫణిశర్మ నేతృత్వంలో మహాలక్ష్మి, మహాదుర్గ, మహా సరస్వతులను వివిధ వర్ణాల చీరలలో అలంకరించారు. రుత్వికులు మహా గణపతి నవగ్రహ సహిత నక్షత్ర హోమాలు, నవ చండీ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు.

క్లుప్తంగా

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించండి



చింతలపూడిని సన్మానిస్తున్న 86వవార్డు నాయకులు

కూర్మన్నపాలెం: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడం ద్వారా వైఎస్సార్‌సీపీని బలోపేతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చింతలపూడి వెంకటరామయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చింతలపూడిని సోమవారం ఆ పార్టీ 86వ వార్డు నాయకులు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ప్రస్తుత పాలన అందుకు భిన్నంగా జరుగుతుందన్నారు. చింతలపూడిని కలిసిన వారిలో నాయకులు చేగొండి శ్రీనివాసరావు, భూపతిరాజు శ్రీనివాసరాజు, శ్రీనివాస్ పట్నాయక్, చిట్టిబాలకృష్ణ పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



మహిళకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పెదగంట్యాడ: మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని దేవాడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ ప్రసాద్‌రాజా సూచించారు. జీవీఎంసీ 77వ వార్డు పరిధి దేవాడ పీహెచ్‌సీ వద్ద సోమవారం స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. రక్తహీనత నివారణ, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పర్యవేక్షణ గురించి వివరించారు. స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు.

జీఎస్టీ రద్దుపై బీమా ఉద్యోగుల సంబరాలు



హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగుల సంఘం నాయకులు

గాజువాక: జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రద్దు చేయడంపై ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్‌ఐసీ షిప్‌యార్డు బ్రాంచి వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఈ.శ్రీనివాసరావు, సీహెచ్.నాగరాజు మాట్లాడారు. పాలసీలపై జీఎస్టీ రద్దు బీమా రంగం అభివృద్ధికి దోహదపడేదిగా ఉందన్నారు. ఇది సమష్టి పోరాటం వల్ల సాధ్యపడిందన్నారు. కార్యక్రమంలో ఎల్‌ఐసీ బ్రాంచి మేనేజర్ సీహెచ్.ఎస్.శ్రీనివాసరావు, సిబ్బంది సీహెచ్.వైజయంతిమాల, సీహెచ్.వి.వి.ఎస్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల వైద్యుడికి సత్కారం



డాక్టర్ కృష్ణంరాజు దంపతులను సత్కరిస్తున్న ప్రజా సంఘాల నేతలు

అగనంపూడి: వృత్తినే దైవంగా భావించే వారు అరుదుగా ఉన్నారని, అటువంటి కోవకి చెందిన డాక్టర్ వేటుకూరి కృష్ణంరాజు సేవలు ఎనలేనివని 85వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సద్భావనా సేవాసంఘం ప్రధాన కార్యదర్శి గున్నంటి పూర్ణానందశర్మ (పూర్ణ) అన్నారు. నిరుపేదలకు నిస్వార్థంగా సేవలు అందించిన డాక్టర్ కృష్ణంరాజు దంపతులను సోమవారం సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్కరించారు. సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గుదే సుశీలా గజేంద్రరావు, సలహాదారు పట్టా రామ అప్పారావు మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తూ పేదల పాలిట పెన్నిధి కృష్ణంరాజుకు అగనంపూడి ప్రాంతీయులు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వి.వి.రామారావు, ప్రజా సంఘాల నేతలు నెల్లి శ్రీనివాసరావు, మడుగల నరసింగరావు, కొలిపాక అప్పారావు, చిత్తా గణేష్, కరణం పైడిరాజు, సాయిన సన్యాసిరావు, కె.హనుమంతురావు, నెల్లి తులసి, వంకర రాము తదితరులు పాల్గొన్నారు.

కళా రంగంలో భళా



కళా ఉత్సవ్‌లో బహుమతి అందుకుంటున్న విద్యార్థిని



బహుమతులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

- చదువుతో పాటు కళల్లో రాణింపు • ఐదేళ్లలో అవార్డుల పంట • ప్రశంసలు అందుకుంటున్న నడుపూరు విద్యార్థులు

ఆ బడి.. చదువుల గుడి.. అక్కడ విద్యార్థులు అసామాన్య ప్రతిభ చూపిస్తున్నారు. కళా రంగంలో కూడా భళా అనిపిస్తున్నారు. వేదిక ఏదైనా.. ఉత్సవం ఎక్కడైనా.. ఆ పాఠశాల విద్యార్థులు ఉండాల్సిందే. తమ ప్రతిభతో అందరి మన్ననలు అందుకుంటున్నారు నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు.

- పెదగంట్యాడ

మల్టీ టాలెంట్

సంగీతం.. సాహిత్యం.. నృత్యం.. నాటికలు.. ఏకపాత్రాభినయం.. మూకాభినయం.. బృందగానం.. బొమ్మలాట.. చిత్రలేఖనం.. 2డీ ఆర్ట్స్, విజువల్ ఆర్ట్స్, 3డీ ఆర్ట్స్, వ్యాసరచన, వక్తృత్వం.. షార్ట్‌ఫిల్మ్, కళారూపం వంటి రంగాల్లో పాఠశాల విద్యార్థులు రాణిస్తున్నారు. తమదైన ప్రతిభతో కళారూపాలను రక్తి కట్టిస్తున్నారు. అధికారులు, మేధావులు, కళాకారులను సైతం ఆశ్చర్యచకితుల్ని చేస్తున్నారు. వారి ఆట పాట చూసిన వారిని అబ్బురపరుస్తున్నారు. బహుమతులను కొల్లగొడుతున్నారు.

అన్నింటా మిన్నగా..

చదువంటే మార్కులొక్కటే కాదని నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రుజువు చేస్తున్నారు. తమకు నచ్చిన రంగంలో.. తమలోని ప్రతిభకు పదును పెడుతున్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి.. వారికి తగిన ప్రోత్సాహం.. అందిస్తున్నారు. అందుకు అవసరమైన శిక్షణ ఇస్తూ రాటుదేలుస్తున్నారు.వారికి ఇష్టమైన రంగంలో రాణించేలా కృషి చేస్తున్నారు.



రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎగ్జిబిషన్‌లో ప్రథమ బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

ఐదేళ్లలో..

కళా ఉత్సవ్, రంగోత్సవ్.. బాలోత్సవ్, పాపులేషన్ ఎడ్యుకేషన్, లఘు చిత్ర పోటీల్లో ఐదేళ్లుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటుతున్నారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి.. ఆపై జాతీయ స్థాయిలో పాల్గొంటున్నారు. అక్కడ కూడా ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సొలేషన్ బహుమతులు సాధించారు.

బాలోత్సవ్‌లో..

ఈ ఏడాది భీమిలిలో ఆరు విభాగాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి బాలోత్సవ్-2025లో నాలుగు విభాగాల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. దీంతో వచ్చే నెలలో విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు బెర్త్ కన్ఫామ్ చేసుకున్నారు. పోటీల్లో పాఠశాల విద్యార్థులు 30 నుంచి 40 వరకూ బహుమతులు అందుకొని ఉన్నతాధికారుల అభినందనలు అందుకున్నారు.

ఏటా ఇలా..

ఈ విద్యా సంవత్సరంలో మూకాభినయం, 2డీ ఆర్ట్స్, ఫోక్ డ్యాన్స్, జానపద బృంద నృత్యం వంటి కళా రూపాల్లో విద్యార్థులు పాల్గొని సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు.

- 2021-22లో రెండు విభాగాల్లో విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించారు.
- 2022-23లో రెండు విభాగాల్లో సత్తా చాటారు.
- 2023-24లో మూడు విభాగాల్లో, 2024-25లో మూడు విభాగాల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని బహుమతులు కైవసం చేసుకున్నారు. గతే ఏడాది రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ఆగస్టు ప్రారంభం నుంచి..

ఏటా ఆగస్టు ప్రారంభం నుంచి ఆటల పోటీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ, ఆసక్తి ఉన్న విద్యార్థులను ఎంపిక చేస్తున్నారు. వారికి ఉపాధ్యాయుల బృందంతో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. ప్రతి రోజూ సాయంత్రంగంట పాటు అదనపు సమయం కేటాయిస్తున్నారు. నృత్య శిక్షకుడు రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

ప్రతిభ ఉంటే ప్రోత్సహించాల్సిందే..



ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉంటుంది. అందులో భాగంగానే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి.. వారికి ఇష్టమైన రంగంలో రాణించేందుకు తమ పాఠశాల ఉపాధ్యాయులు పలకా మాధవి, సూర్యకుమారి, చంద్రకళ, నీలవేణి, నరసింహ, సుగణ, శోభ, టీవీ లక్ష్మి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఉండడంతో ఇది సాధ్యమవుతోంది. ఐదేళ్లుగా మా పాఠశాల విద్యార్థులు ఉంటున్నారు.ప్రతిభ చూపిస్తున్నారు.

–రాచకొండ శ్రీనివాస్, నడుపూరు

కొలువుదీరిన దుర్గమ్మ

- తొలిరోజు బాలాత్రిపురసుందరిగా దర్శనం
- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు



గొందేశి వీధిలో అమ్మవారిని దర్శించుకున్న తిప్పల దేవన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు



అగనంపూడి దుర్గాదేవి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



హైస్కూల్ రోడ్‌లోని ఉత్సవాల్లో పాల్గొన్న దేవన్‌రెడ్డి



దుర్గాదేవికి పూజలు చేస్తున్న నాయకులు



దుర్గాదేవికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి, నాయకులు



వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు



కనకదుర్గమ్మను దర్శించుకొంటున్న కరణంరెడ్డి



పెదమడక కొండపై అన్నదానం ప్రారంభిస్తున్న విందుల వెంకటరమణ

గాజువాక: శరన్నవరాత్రి ఉత్సవాలు గాజువాకలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేపట్టారు. పలుచోట్ల భవానీ భక్తులు అమ్మవారి సేవల్లో నిమగ్నమయ్యారు.

- 67వ వార్డు గాజువాక హైస్కూల్ రోడ్‌లోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాలను వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయ కర్త తిప్పల శ్రీనివాస దేవన్‌రెడ్డి ప్రారంభించారు. ప్రత్యేక మండపంలో అమ్మవారిని ప్రతిష్ఠించి పూజలను జరిపించారు. కార్యక్రమంలో వార్డు డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి, పల్లా సురేష్, రవి, సురేష్, మహేష్, తేజ, భూషణ్ పాల్గొన్నారు.
- స్థానిక డ్రైవర్స్ కాలనీ, ఎల్వీ నగర్ కనకదుర్గ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారిని బాల త్రిపురసుందరీ దేవిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.
- పాతకర్ణవానిపాలెం, గోపాలరెడ్డినగర్, చినగంట్యాడ గ్రామాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారిని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించి పూజలు జరిపించారు. బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు అమ్మవారిని దర్శించుకొన్నారు. ఆయనతోపాటు నాయకులు శంకరరావు, రంగనాయకులు, దిలీప్ కుమార్, జగదీష్ తదితరులున్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

పెదగంట్యాడ: జై దుర్గ .. జైజై దుర్గ నామస్మరణతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు అమ్మవారిని బాలాత్రిపుర సుందరిదేవిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

- 75వ వార్డు నెల్లిముక్కు, గొందేశి వీధిలో గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద వైఎస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు గొందేశి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 76వ వార్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరి పంచాయతన దేవాలయంలో అమ్మవారిని బాలత్రిపుర సుందరిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.
- బర్మా కాలనీ దుర్గాదేవి ఆలయంలో దుర్గాదేవిని బాలత్రిపుర సుందరి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.
- నడుపూరు నూకాంబిక ఆలయంలో ఆలయ అధ్యక్షుడు బొడ్డు కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు బాల త్రిపుర సుందరి వేషధారణలో అలరించారు.



ఎల్వీనగర్‌లో బాలత్రిపుర సుందరిగా

87వ వార్డులో..

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు రజకవీధిలో ఏర్పాటు చేసిన దుర్గమ్మను వైఎస్సార్‌సీపీ రాష్ట్రకార్యదర్శి, మాజీ శాసనసభ్యుడు చింతలపూడి వెంకటరామయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు ఇల్లపురాము తదితరులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 87వ వార్డులోని రజకవీధి, శెట్టిబలిజవీధి తదితర ప్రాంతాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమ్యాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకులు వై.రమణ,బొడ్డ గోవింద, దానప్పలు, పాపారావు, దామోదర్, రమేష్, నూకరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు కిటకిట

అగనంపూడి: అగనంపూడి దుర్గాలమ్మ ఆలయంలో భక్తులు కుంకుమ పూజలు, చీర, సారె, గాజులు సమర్పించారు. బొబ్రమాంబ పారాయణ సేవా సమితి ప్రతినిధులు విష్ణు, లలిత సహస్ర పారాయణం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చిత్తా గణేష్, ఇతర కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు.

- పెదమడక సూదికొండపై ఉన్న దుర్గా భవాని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జననీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విందుల వెంకటరమణ సహకారంతో భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మడగల నూకరాజు, వంగలి శేఖర్, కోసూరి నాయుడు, మడగల జగదీష్ పాల్గొన్నారు.
- దిబ్బపాలెం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని కాలనీల్లో ఊరేగించి ప్రతిష్ఠింపజేశారు. సింహాద్రి అప్పన్న (తోడుపెద్దు)ను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. కార్యక్రమంలో 85వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జి.పూర్ణానందశర్మ (పూర్ణ), గురు భవానీ దేవర రమణమ్మ దంపతులు, యలమంచిలి అప్పారావు, ఈగల నరసింగరావు, శీరంశెట్టి బాబ్జి, వెంకటరావు పాల్గొన్నారు.
- అగనంపూడి నిర్వాసితకాలనీలు అండమాన్ కొండయ్యవలస, అట్టవానిపాలెం, బీసీకాలనీ, డొంకాడల్లో అమ్మవార్లను మేళతాళాలు, తప్పెటగుళ్లతో భారీ ఊరేగింపుతో తీసుకువెళ్లి మండపాల్లో ప్రతిష్ఠింపజేశారు. కార్యక్రమాల్లో విందుల వెంకటరమణ, బలిరెడ్డి సత్యనారాయణ, కసిపల్లి శ్రీనివాసారవు, కొమ్మోజు భీష్మాచారి, ఇల్లపు ఈశ్వరరావు, రావాడ శిరీష, ముచ్చి అప్పలరాజు పాల్గొన్నారు.



నడుపూరు నూకాంబిక ఆలయం వద్ద వేషధారణల్లో చిన్నారులు

సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వద్దు



తహసీల్దార్ అమలకు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెదగంట్యాడ: మండలంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వొద్దని 76వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మంత్రి శంకరనారాయణ కోరారు. ఈ మేరకు పెదగంట్యాడ మండల తహసీల్దార్ అమలకు సోమవారం పార్టీ నాయకులతో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ఇప్పటికే స్టీల్‌ప్లాంట్ నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన తమను అక్కడి నుంచి తరిమి పెదగంట్యాడ ప్రాంతంలో పునరావాసం కల్పించారన్నారు. మళ్లీ గంగవరం పోర్టు నిర్మాణం చేపట్టి కాలుష్యం,దుమ్ము ధూళితో ఉక్కిరిబిక్కిరి అవుతున్నామన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే గాజువాక నియోజకవర్గ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు నిర్ణయాన్ని విరమించాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో పార్టీ నాయకులతో పాటు ప్రజలు పాల్గొని తమ నిరసన గళం వినిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కులుకూరి మంగరాజు, బ్రహ్మానందరెడ్డి, సీరం రమణ, సన్నీ, తాతారావు, కామేశ్వరరావు, తలారి నాగేశ్వరరావు, సుజన్, శరత్, రామ్మోహనరావు, ఎండా కృష్ణ, దేవి, పల్లం గోపి తదితరులు పాల్గొన్నారు.

విశేష అవతారాల్లో త్రిశక్తి అమ్మవార్లు



బాలా త్రిపుర సుందరిగామహాలక్ష్మి



ఆదిలక్ష్మిగా మహాదుర్గ



భారతీ దేవిగా మహా సరస్వతి

ఉక్కునగరం: మహాలక్ష్మి, మహాదుర్గ, మహాసరస్వతి అమ్మవార్లు ఒకే మండపంలో వెలిసిన ఉక్కునగరం త్రిశక్తి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు సోమవారం మహాదుర్గ అమ్మవారు ఆకుపచ్చవర్ణం చీరలో బాలా త్రిపుర సుందరి అవతారంలో,మహాలక్ష్మి అమ్మవారు కాఫీ వర్ణం చీరలో ఆదిలక్ష్మి అవతారంలో, మహాసరస్వతి అమ్మవారు తెలుపు వర్ణం చీరలో భారతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఏఎస్సార్ నగర్‌లో అంగీకార్ ర్యాలీ

తాటిచెట్లపాలెం: తాటిచెట్లపాలెం దరి ఏఎస్సార్ నగర్‌లోని టిడ్కో గృహ లబ్ధిదారులకు సోమవారం కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ అంగీకార్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ జోన్-5 అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.పుణ్యవతి మాట్లాడుతూ అర్బన్ హౌసింగ్ స్కీంలో పీఎంఏవై పథకంలో సొంత స్థలం ఉంటే.. రూ.2.50 లక్షల ఆర్థిక సాయం కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని, సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు గాను భారీ రాయితీని కూడా అందిస్తున్నట్లు తెలిపారు. సూర్యఘర్ పథకం కింద 50 శాతం నుంచి 75 శాతం వరకు ఎంతైనా యూనిట్ సామర్థ్యాన్ని బట్టి రాయితీ ఇస్తారన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ప్రభ, విశాఖ సిటి టెక్నికల్ టీం బిందు, దేవుడుబాబు, సీవో రమణి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.